# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 16, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- IV నంబరు -- 3

శక సంవత్సరం – 1933, ఫాల్గుణం – 26

**FRIDAY, THE 16th MARCH, 2012**

**13 L.A. IX SESSION, VOL— IV No. - 3**

**26 - Phalgun, 1933 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |

శ్రీ సూరజ్ బహదూర్

శ్రీ కె. రాజ్ కుమార్

శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి

శ్రీ ఎస్. రామ నరసింహం

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## ( 13వ శాసన సభ )

## (9వ సమావేశం : ఇరవైఒకటవ రోజు)

## శుక్రవారం, మార్చి 16, 2012

## సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

2. నక్షత్రపు గురుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సభా కార్యక్రమం

4. సభా కార్యక్రమం (కొనసాగింపు)

5. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

6. ప్రభుత్వ బిల్లులు

    1. 2012, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛనుల చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (సవరణ) బిల్లు

    2. 2012, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు

    3. 2012, ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) ఈనాముల (రద్దు మరియు రైత్వారీకి మార్పిడి (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినవి)

------------

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ**

**శుక్రవారం, మార్చి 16వ తేదీ , 2012**

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

(No sooner the House is assembled, the Members belonging to TDP rushed to the Podium carrying placards in their hands and greeting the Hon'ble Speaker with Good Morning)

MR.SPEAKER: You are not even giving me an opportunity to say Good Morning. Please go back to your sets.

(తెలుగుదేశం సభ్యులు 26 జీవోల ఫైళ్లు ప్రభుత్వం సభ ముందుంచాలని కోరారు)

శ్రీ వై. శ్రీనివాసరావు (గురజాల): (మైక్ లేకుండా) మీరు న్యాయం చేయాలి సార్.

("** • మంత్రులను తొలగించాలి" అని నినాదాలు చేయసాగారు)

I have received Adjournment Motions today.

Adjournment Motion given notice of by Sri G.Mallesh garu and others "regarding the need to regularize the services of Contract Teachers in Residential Schools is disallowed".

Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the need to resolve various issues of Teachers is disallowed. "

Please co-operate. Let us move on with the Question Hour.

Now, question Nos.151(5124), 152(5276), 155(5151), 159(4760) have been postponed. Question No. 153(4660) Minister for Municipal Administration.

---

• Expunged as ordered by the Chair.

("అక్రమ జీవోలు ఇచ్చిన ** మంత్రులను బర్తరఫ్ చేయాలి", "26 జీవోల ఫైళ్లను సభలో పెట్టాలి" అని నినాదాలు చేయసాగారు)

("** • మంత్రులను బర్తరఫ్ చేయాలి" అని రాసి ఉన్న ప్లకార్డులు పోడియం వద్ద ప్రదర్శిస్తూ అంతరాయం కలిగించసాగారు)

("ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, ** రాజ్యం, ** రాజ్యం", "సుప్రీంకోర్టు నోటీసులు అందుకున్న ఆరుగురు మంత్రులను బర్తరఫ్ చేయాలి", "26 జీవోల ఫైళ్లను సభలో పెట్టాలి" అని నినాదాలు కొనసాగించారు)

## నక్షత్రపు గురుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### రాజమండ్రి నగరపాలక సంస్థకు నూతన భవనం

ప్రశ్న నెం.153(4660)

శ్రీ రౌతు సూర్యప్రకాశరావు (రాజమండ్రి-సిటీ) - గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాజమండ్రిలోని మునిసిపలు కార్పోరేషను పరిపాలక భవనం శిథిలావస్థలో ఉన్న విషయం వాస్తవమేనా

ఆ) అయితే, కొత్త కార్యాలయ భవన నిర్మాణానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి మంత్రి (శ్రీ ఎం.మహీధర్ రెడ్డి) ః**

అ) అవునండీ.

ఆ) రాజమండ్రి మునిసిపలు కార్పోరేషన్‌కు కొత్త కార్యాలయ భవన నిర్మాణం కోసం సవరించిన ప్రతిపాదనను రాజమండ్రి మునిసిపలు కార్పోరేషన్ సమర్పించినందున, ఆ ప్రతిపాదన పరిశీలనలో ఉన్నది.

(అంతరాయం)

## సభా కార్యక్రమం

• Expunged as ordered by the Chair.

("** మంత్రులను బర్తరఫ్ చేయాలి" అని రాసి ఉన్న ప్లకార్డులు పోడియం వద్ద ప్రదర్శిస్తూ అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్ ః ఇపుడు నాకు కనిపిస్తుంది. I have good vision. I have seen it very well. పోడియం దగ్గరకు ప్లకార్డులు తీసుకొచ్చి ఈ విధంగా ఎగ్జిబిట్ చేయడం బాగాలేదు. మీ నిరసనను మీకు కేటాయించిన స్థానాల వద్ద నిలబడి తెలపండి. Please don't stay at the Podium. This is not appropriate. Please go back to your seats.

(నినాదాల కొనసాగింపు)

(అంతరాయం)

శ్రీ డి.శ్రీధర్ బాబు (శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి)ః అధ్యక్షా, గత నాలుగు రోజుల నుంచి మేం వారిని కోరుతున్నాం. మేమెంత చెప్పినా వారు అడిగేది ఏమిటి? ఒక పక్కన సిబిఐ ఎంక్వైరీ జరుగుతోంది. సిబిఐ పరిధిలో ఉన్న అంశంపై, ప్యారలల్‌గా 26 జీవోలకు సంబంధించిన ఫైళ్లను సభ ముందు పెట్టమని కోరడంలో ఏమైనా అర్థముందా? మేం ఎంతో పారదర్శకంగా చేయాలనుకుంటున్నాం. సిబిఐ స్వతంత్ర సంస్థ, ఆ సంస్థ విచారణ జరుపుతోంది కాబట్టి సిబిఐ విచారణకు పూర్తి స్థాయిలో సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండి ముందుకు వస్తున్న తరుణంలో అదే అంశంపై ఒక దశ, దిశ లేకుండా వారు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు. సిబిఐ ఎంక్వైరీ కావాలనే వారే అడిగారు. 26 జీవోల విషయమై వారు కోర్టుకు వెళ్లడం జరిగింది. సిబిఐ ఇన్వెస్టిగేషన్ పరిధిలో ఉన్న అంశంలో మరలా సభ ముందు ఫైళ్లు పెట్టమనడం సమంజసమా? ప్యారలల్ ఎంక్వైరీ కావాలని వారు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలందరూ గమనిస్తున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలలోని రెండు పదాలపైన సభలో ఫైళ్లు పెట్టమని కేవలం రాజకీయ ఉద్దేశంతో ఇంత రాద్ధాంతం చేస్తున్నారు. వారికేమైనా ఒక డైరెక్షన్ లేకుండా ఉంటే, నాయకత్వం లేకుండా ఉంటే మా పార్టీలోకి రమ్మని చెప్పండి. ఏ విధంగా చేయాలో చెబుతాం. వారికొక డైరెక్షన్ లేదు. ఈ విధంగా వారు ప్రతి రోజు కేవలం సభను స్తంభింపచేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి రోజూ సిపిఐ, సిపిఐ(యం), బిజెపి సభ్యులు వాయిదా తీర్మానాలు ఇస్తుంటే, వారి హక్కులను కూడా కాలరాసి ఇలా చేయడం కరెక్ట్ కాదు.

(అంతరాయం)

సిబిఐ ఎంక్వైరీ కావాలనే వారే కోర్టుకు వెళ్లడం జరిగింది. వారిలో చాలా మందికి ఈ విషయం తెలియకపోవచ్చు. ఇలాంటి సందర్భాల్లో వారి పార్టీకి చెందిన సీనియర్ నాయకులను మీద్వారా కోరుతున్నాను. They have to come to the rescue of the Chair to run the House. క్వశ్చన్ అవర్ కోసం గత నాలుగు రోజులుగా మేం కూడా ఎదురుచూస్తున్నాం. ఇలాంటి సందర్భాల్లో సభ సజావుగా సహకరించకపోవడం చాలా దురదృష్టకరం. శనివారం, ఆదివారం రెండు

రోజులు సభకు సెలవులు. వారం రోజుల నుంచి ఒక్క ప్రశ్నపైన గానీ, స్వల్ప వ్యవధి ప్రశ్నలపైన గానీ, ప్రధాన అంశాలపైన వారు మాట్లాడకపోవడం దురదృష్టకరం. They have to come forward to resolve this issue. ప్రభుత్వంలో ఉన్నాం కాబట్టి మేం వారి నుంచి సహకారం కోరడం లేదు. మేం జవాబుదారీగా ఉన్నాం సభ సజావుగా జరగడానికి సిద్ధంగా ఉన్నాం. కానీ సభకు, అధ్యక్ష స్థానానికి సహకరించాల్సిన బాధ్యత వారు మరిపోతున్నారు కాబట్టి సహకరించమని మరోసారి కోరుతున్నాను. Rest of the business today should go on.

MR.SPEAKER: The Chair can always facilitate to run the business of the House. I request the Members to please go back to their seats. Substantial time has been lost on this.

శ్రీ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ): మైక్ ఇస్తే కదా సార్ చెప్పేది. మేం ఇక్కడ ఎందుకున్నాం? మీరు వారు మాట్లాడుకుంటే మేం ఇక్కడ ఎందుకున్నాం సార్? మీరు, వారు గత మూడు రోజుల నుంచి మాట్లాడుకుంటున్నారు.

(అంతరాయం)

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు (విశాఖపట్నం-సౌత్): (మైక్ లేకుండా) స్పీకర్ అంటే గౌరవం లేదా, మీరు, వారు అంటున్నారు.

(తెలుగుదేశం సభ్యులు తమ తమ స్థానాలకు తిరిగి వెళ్లారు)

ఉ.9.10

SRI P.ASHOK GAJAPATHI RAJU (Vizianagaram): Sir, It is a fact that from a few days, the House has gone into pandemonium. It is also a fact that from day one we have raised our demands. Our demands are very very simple. The Government of the day is also accountable to this House under the Constitution of India. What is the Minister trying to say? He is trying to picturise it as a parallel enquiry. Not that the Government is Constitutionally bound to answer and be responsible to this House. Some action is required. What were our demands? Our demands are accountability to this House, cancel those Government Orders and take action for recoveries. The Agencies like C.B.I. who have asked the Government for permission to prosecute, please give that permission to them. Sacking Ministers, tainted Ministers, those Ministers get angry, they have looted the people of the State.

Sir, where are we and where is this august House? When the Government of the day acts as if it just makes its rights to be in the Government by majority in this House, but it is not accountable through this House to the people of the State.

This is the said part of it. Sir, we have never requested a parallel enquiry. What happens outside has its repercussions in this House and what happens in this House has its repercussion outside the House. Sir, even Parliament has also discussed "2G Spectrum" . There is nothing parallel in it. This is the Constitutional Body. The Government of the day is accountable to this House and we intend to make it accountable to this House. We cannot permit the consistent looting of the people and the Taxes of the State.

MR.SPEAKER: Sri G. Mallesh garu.

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి)ః సార్ గత నాలుగు రోజులుగా ఈ శాసన సభ నడవకుండా ఉండటం పట్ల ప్రజల్లో మంచి అభిప్రాయం కలగడం లేదు. ఈ విషయంలో తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేసేదేమంటే అసలు గొడవ ప్రతిపక్షాలదీ, అధికార పార్టీదీ కాదు. ఇది పూర్తిగా కాంగ్రెస్ పార్టీది, కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వెళ్లిన వై.ఎస్.జగన్‌కి సంబంధించిన అంశం. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు బ్రతికి ఉన్నప్పుడు ఏవైతే జీఓలు వచ్చాయో కేవలం రాజశేఖర్ రెడ్డి గారి కొడుకుని మాత్రమే టార్గెట్ చేస్తున్నారనే ఉద్దేశంతో సుధాకర్ గారు సుప్రీం కోర్టులో కేసు వేసిన నేపథ్యంలో అప్పుడు దీంట్లో ఉండే వాళ్లు కూడా బాధ్యులే. ఆయన ఆదేశాల ప్రకారమే అవినీతికి అనుకూలంగా సంతకాలు పెట్టారు. ఇది ఎంత వరకు నిజమో తెలుసుకోవడానికి ఆ 26 జీఓల ఫైల్సుని, దానికి సంబంధించిన కాగితాలను సభ సమక్షంలో పెట్టమని అడుగుతున్నాం. ప్రతిపక్షాలు సభను నడవనీయడం లేదు, ప్రతిపక్షాలు అడ్డుపడుతున్నాయని చెప్పడం అబద్ధం. ఈ పరిస్థితి ఏర్పడటానికి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీలో ఉండే ముఠా తగాదాలే. మీ నుంచి విడిపోయిన కాంగ్రెస్ వాళ్లు తీసుకు వచ్చిన అంశం ఇది. మంత్రులు నైతిక బాధ్యత వహించాలని మేము చెబుతున్నాం. వాళ్లు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేస్తారా, లేదా అనే విషయాన్ని వాళ్లకే వదిలేస్తున్నాం. పేపర్స్ టేబుల్ మీద పెడితే శాసన సభను నడిపే అవకాశం ఉంటుంది. ఆ అవకాశాన్ని కూడా మీరు (అధికార పక్షం) ఇవ్వడం లేదంటే ఈ నేరంలో మీకు భాగముందని భయపడుతున్నారని మేమంటాం. అందువల్ల ప్రభుత్వం దీన్ని పునరాలోచించి స్పీకర్ గారి ముందు పేపర్లు పెట్టి సభను నడపాలని సిపిఐ పక్షం నుంచి కోరుతున్నాను.

శ్రీ ఇ.లక్ష్మీ నారాయణ (నిజామాబాదు-అర్బన్)ః అధ్యక్షా, ఈ జీఓల ద్వారా వేల కోట్ల రూపాయల ప్రజలకు సంబంధించిన ఆస్థిని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసిన పరిస్థితి ఏదైతే ఉందో ఈ విషయంలో బాధ్యత కలిగిన ప్రభుత్వంగా ప్రజల ఆస్థిని కట్టబెట్టిన వైనాన్ని సభకు వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఖచ్చితంగా కోర్టు పరిధిలో ఉందని సాకుగా జూపి ఈ వివరాలను సభకు తెలియజేసే విషయంలో గానీ ఈ వివరాలకు సంబంధించిన ఫైళ్లను తమ ముందు ఉంచే విషయంలో గానీ తప్పించుకోవడం సబబు కాదు. ఆ విషయాన్ని అడుగుతుంటే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే విధంగా మాట్లాడుతున్న పరిస్థితి ఇబ్బందిగా ఉంది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) ః అధ్యక్షా, ఈ సభ నడుస్తున్న తీరు చాలా బాధాకరంగా ఉంది. అధికార పక్షం బాధ్యత ఏమిటి, ప్రతిపక్షాల బాధ్యత ఏమిటి? సభకు మేము వచ్చింది ఎందుకు? ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వం ఇచ్చిన జీఓలు, దాంట్లో ఉన్న లోపాలు ఎత్తి చూపడమే ప్రతిపక్షాల బాధ్యత. ఈ క్రమంలో ఇవేళ సిబిఐ దగ్గర ఫైల్స్ ఉన్నాయని చెబుతున్నారు. ఎమ్మార్ ప్రాపర్టీస్‌కి సంబంధించి వాటి పైన మనం చర్చించాం. దాని మీద మీరు హౌస్ కమిటీ వేయడం జరిగింది. ఆ ఫైలు కూడా సిబిఐ దగ్గర తిరుగుతున్నది కదా? ఎమ్మార్ ప్రాపర్టీస్ గానీ వాటికి సంబంధించిన భూముల వ్యవహారంలో సిబిఐ విచారణ జరుగుతుంటే అక్రమంగా అన్యాయంగా ఏవైతే భూములిచ్చారో వాటి పైన హౌస్ కమిటీ ఏరకంగా వేసారు? మనం హౌస్ కమిటీ వేసుకున్నాము గదా? రెండవ విషయం మద్యం సిండికేట్ల మీద ఏసీబీ వాళ్లు రెయిడ్ చేశారు. ఏసీబీ వాళ్లు చూస్తున్నారని మనం ఊరుకున్నామా? మద్యం మీద మనం ఒక రోజంతా చర్చించుకోవడం జరిగింది. సార్, ఇది ఒక సాకుగా చెప్పడం తప్ప ఇంకొకటి కాదు. ఈ 26 జీఓలకు సంబంధించిన ఫైల్సు, ఆ పేపర్లన్నీ తమ ముందు పెట్టమన్నాం. ఇదేమన్నా అన్యాయమైన డిమాండా? మీరు (అధికార పక్షం), మేము తప్పు చేయలేదని అంటున్నారు. మీరు తప్పు చేయనప్పుడు, మీరు ఇచ్చిన జీఓల్లో అవకతవకలు లేనప్పుడు ఈ జీఓలకు సంబంధించిన ఫైల్స్ అన్ని మీ ముందు పెడతాం మేము చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం ఎందుకు చెప్పడం లేదు? ఎందుకు వెనకాడుతోందో అర్థం కాని విషయం. కేవలం సిబిఐ దగ్గర ఉన్నాయని సాకు చెప్పడమే తప్ప బయట ప్రజలు గానీ, మేథావులు గానీ ఎవరూ కూడా దాన్ని ఒప్పుకునే పరిస్థితి లేదు. తమరికి బాధ అన్పించవచ్చు. తమరు ఆదేశించాలి. 26 జీఓలను మీ ముందు పెట్టమని ఆదేశించే హక్కు మీకున్నది. **• మాకు బాధాకరంగా ఉన్నది. సార్, సభ ఈ పద్ధతుల్లో నడిస్తే ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా సభకు రాకుండా ఉండటమే మంచిది. మేము ఏమి చెప్పినా ప్రతిపక్ష పార్టీలు వినాలి తప్ప ఏమీ అడగకూడదు, ఏదీ ప్రశ్నించ వద్దు, మా తప్పులు ఎత్తి చూపవద్దు అంటే ఎలా? మేము వచ్చింది గవర్నమెంటుని, మంత్రులని పొగడటానికి కాదు కదా? మంచి కార్యక్రమాలు ఉంటే తప్పకుండా సమర్థిస్తాం. ఏ రకమైన లోపాలున్నా ఎత్తి చూపడం కొరకే మేము వచ్చాం. మా పాత్ర మేము నిర్వహిస్తున్నాం. సార్, రాజీనామాలు చేయండి అనే డిమాండ్‌ని వదిలి పెట్టి రాజీనామాల విషయంలో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం అని చెప్పాం. కనీసం ఆ జీఓలకి సంబంధించిన పేపర్లు, ఫైల్స్ అన్నీ తమరి దగ్గర పెట్టడానికి వాళ్లు ఇష్ట పడకపోతే ఇంత కంటే అన్యాయం మరొకటి ఉండదు సార్. ఇంక మేము ఏమి అడగాలి? లేకపోతే మేమందరం సభకు రాము సార్. వాళ్లు చెప్పిందే వినండి, అదే చేసుకోండి. మేము ఎందుకు రావాలి చెప్పండి? 5 రోజుల నుంచి సభా సమయం వృధా అయిపోతున్నది. **• మీరు బాధపడవద్దు, మీ మీద మాకు గౌరవం ఉంది. కానీ ఈ పద్ధతుల్లో శాసన సభ నడిస్తే శాసన సభ పట్ల, మన పట్ల ఉన్నటువంటి గౌరవం పోతుంది. ప్రతీదీ సిబిఐ, ప్రతీదీ కోర్టు అంటే ఇంక మనం ఎందుకు సార్?

---

• Expunged as ordered by the Chair.
• Expunged as ordered by the Chair.

MR.SPEAKER: Ranga Reddy garu, you must correct yourself. This is not proper. Please don't address the Chair like that. I have tried for the past 3 to 4 days to bring for an understanding between you and the Government. It is not appropriate for you to repeatedly point the remarks towards the Chair. The Chair has come to the rescue of the House always. The Chair would like to conduct proceedings of the House in a smooth manner. It is not appropriate to say like that

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః సార్, తమరంటే మాకు గౌరవం ఉంది.(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ ః బయట ఏదో అనుకుంటున్నారని దాని గురించి మీరు సభలో ప్రస్తావించడం అది సభకు మర్యాద తెచ్చే విషయం కాదు. దయచేసి మీరు దాన్ని విత్‌డ్రా చేసుకోండి. That is not proper. Please sit down.

శ్రీ జూలకంటి రంగారెడ్డి :(మైకు లేకుండా) సార్, సభ సజావుగా నడవడం లేదనే బాధతో అన్న మాట తప్ప తమర్ని డైరెక్ట్ చేయాలని కాదు. అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. మీకు తప్ప మేము ఇంక ఎవరికి మొర పెట్టుకోవాలి సార్?

MR.SPEAKER: We are all making an effort. All of us are making an effort.

ఉ.9.20

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి)ః అధ్యక్షా, ఈ ప్రతిష్టంభనని రాజకీయంగా జరిగే ప్రతిష్టంభనగా భావించడం మంచిది కాదు. ఇది అత్యంత గంభీరమైన విషయం. ఆరుగురు మంత్రులను రాజీనామా కోరడం సామాన్యమైన విషయం కాదు. దాన్ని ప్రభుత్వం గాని, ప్రతిపక్షాలు గాని సీరియస్‌గా తీసుకోవాలి. ఇప్పుడు సమాచారం లేకుండా, ఆధారాలు లేకుండా రాజీనామా కోరడం కూడా సబబు కాదు. కాబట్టి దాన్ని గురించి మనం ప్రస్తావించనక్కర్లేదు. కానీ, ఈ సభకు సర్వాధికారాలున్నాయి. ఇది ప్రజలు ఎన్నుకున్న సభ. ఈ సభలో నిబంధనలు కూడా వున్నాయని పెద్దలు వెంకట్ రెడ్డి గారు అంటున్నారు. ఆ విషయానికీ వస్తాను.

అధ్యక్షా, మనకు కొంత రాజ్యాంగానికి సంబంధించిన పరిణతి కావాలి. ఒక రాష్ట్రపతిని ప్రత్యక్షంగా ఎన్నుకునే అమెరికా వంటి దేశాల్లో రాష్ట్రపతికి పూర్తిగా ఎగ్జిక్యూటివ్ అధికారాలున్నాయి. సభకి చట్టపరమైన అధికారాలున్నాయి. అంతేగాని, రోజువారీ ఎగ్జిక్యూటివ్ అధికారాలను అక్కడ సభలు నియంత్రించవు. సభకు జవాబుదారీగా వుండే సాంప్రదాయం అక్కడ లేదు. కానీ, పార్లమెంటరీ వ్యవస్థలో

బ్రిటన్‌లో గాని, భారత దేశంలో గాని మొత్తం ప్రభుత్వానికి మాతృ సంస్థ ఈ సభ అంటే అక్కడ లోక్‌సభ, ఇక్కడ శాసన సభ. ప్రభుత్వం వచ్చిందే ఇక్కడి నుండి. ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకున్న ఒకే ఒక సభ ఈ శాసన సభ. కాబట్టి, శాసన సభకు జవాబుదారీగా వుండటం ప్రభుత్వానికి అవసరం. ఆ విధంగా జవాబుదారీతనం లేకపోతే రాజ్యాంగం విఫలమైనట్లు లెక్క. ఇక్కడ శాసన సభ కోరుతుందేమంటే – కొన్ని అంశాల మీద వివాదమున్నది, కొన్ని అంశాల మీద ఆరోపణలున్నాయి, కొన్ని అంశాల మీద కొన్ని ఆధారాలున్నాయి. అలాగే ఈ సభలోనే గతంలో కూడా చర్చ జరిగింది. ఈ సభలో మీరు అధ్యక్షులుగా వుండగానే....

శ్రీ వట్టి వసంతకుమార్ (పర్యాటక శాఖా మంత్రి): సార్, వాళ్లకు (తెలుగుదేశం పార్టీకి) సభ మీద విశ్వాసం లేకే కోర్టుకు కూడా వెళ్లారు.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్: వాళ్ల సంగతి వాళ్లు చూసుకుంటారండీ. మన సంగతి మనం చూసుకోవాలి కదా?

శ్రీ పి. కేశవ్: మీకే లేదండీ. ఈ సభ మీద విశ్వాసం లేనిది వాళ్లకా, మాకా. వాళ్లు మాట్లాడటానికి మైకివ్వండి సార్.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్: మీరంతా కొద్దిగా ఓపిక పట్టండి. ఇది మనం కేవలం పార్టీల అంశంగా ఒకరు మరొకరిపై ఆరోపణలు చేస్తే – నువ్వు అవినీతికి పాల్పడ్డావంటే నువ్వు అవినీతికి పాల్పడలేదా? నువ్వు ఇవాళ తప్పు చేశావంటే నిన్న చేయలేదా అనే వాదన నుండి మనం బయటపడాలి. శాసన సభలో సభ్యులుగా మన గౌరవాన్ని మనం కాపాడుకోలేకపోతే రాష్ట్ర ప్రజలందరూ మన మీద విశ్వాసాన్ని కోల్పోతారు. అధ్యక్షా, పార్లమెంటరీ వ్యవస్థలో శాసన సభ నుండే ప్రభుత్వం పుట్టింది. 164 (2) వ అధికరణ ప్రకారం ఈ సభకు నిరంతరం ప్రభుత్వం సమిష్టిగా బాధ్యత వహిస్తుంది. బాధ్యత వహించడమంటే ఈ సభకి సమాచారమివ్వాలి. ఏ సమాచారాన్ని కోరినా ఆ సమాచారాన్ని ఇవ్వాలి. అధ్యక్షా, నాకు లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారంటే చాలా గౌరవం వుంది. వారు వ్యక్తిగతంగా సౌమ్యులు. నిన్న ఆయన చెప్పిన విషయాలు ఒక మంత్రిగా ప్రభుత్వం తరఫున చెప్పినవే గాని, సొంత అభిప్రాయాలు కావు. కానీ, అది ఏ రకంగానూ సబబు కాదు. సమాచార హక్కు చట్టం క్రింద మీరు సమాచారం తీసుకోండి అనంటే ఈ సభను పూర్తిగా అగౌరవపరచడమే. ఈ దేశంలో పాలనా సమాచార హక్కు క్రింద ప్రతి పౌరుడికి కూడా ప్రభుత్వం నుండి సమాచారం పొందే హక్కు వుంది. ఆ చట్టాన్ని రూపొందించిన కీలకమైన వ్యక్తుల్లో నేను కూడా ఒక్కడిని. దాంట్లో ఈ ప్రకరణ నేనే రూపొందించాను. సమాచారాన్ని పొందడం కోసం చట్టసభకు ఏ రకమైన హక్కు వుంటుందో, ఆ హక్కు ప్రజలకు కూడా వుండాలని

ప్రత్యేకంగా నిబంధన రూపొందించాం. ఎందుకంటే చట్టసభకు వున్న హక్కుల్ని చట్ట సభ ఎప్పుడూ కాపాడుకుంటుంది. రాజ్యాంగబద్ధమైన సభ, సర్వాధికారాలున్న సభ కాబట్టి ఆ హక్కులు పౌరులకు కూడా చెందాలన్నదే నా అభిప్రాయం. ఇప్పుడు ఈ సభలోని శాసన సభ్యులను మీరెళ్లి ఆ సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం తీసుకోండని అంటే ఇది చాలా విచిత్రమైనటువంటి వాదన. అంతకంటే ఎక్కువ పదజాలం వాడటం నాకిష్టం లేదు. కాబట్టి, ఆధారాలు లేకుండా మంత్రుల రాజీనామాలను గాని, సస్పెషన్లను గాని, కోర్టులో ప్రాసిక్యూషన్‌ని గాని కోరేందుకు ఇది సరైన సమయం కాదు. నిజంగా ఆధారలున్నట్లయితే ఖచ్చితంగా దాని గురించి ఆలోచన చేయాలి. కానీ, ఇప్పుడు కాదు. అయితే, సభ ముందు సమాచారాన్ని పెట్టడం ప్రభుత్వ బాధ్యత. సమాచారాన్ని పొందడం ఈ సభకున్న హక్కు, ఈ సభ బాధ్యత కూడా. అందుచేత ప్రతిష్టకు పోకుండా చిన్న పిల్లల్లాగా మాకు నోటీసులు రాలేదు, ఇంకా మాకేమీ తెలియదనడం సబబు కాదు. రాష్ట్రమంతా తెలిసి కూడా ఇంకా మాకేమీ తెలియదనడం మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. కాబట్టి, దయచేసి పూర్తి వాస్తవాలను అంటే జీఓలు మాత్రమే అని కాదు, వాటి వెనకున్న కాగితాలతో సహా సభ ముందు పెట్టండి. సభలో దాని గురించి పూర్తిగా ఆలోచన చేసిన తరువాత, మీరు సమయమిచ్చిన తరువాత గౌరవ మిత్రులు అక్బరుద్దీన్ ఒవైసీ గారు సూచించినట్లుగా మీ సమక్షంలో, మీరు సమయమిచ్చినప్పుడు కేవలం ఈ అంశాలకే పరిమితం కాకుండా అసలు అవినీతిని గురించి ఈ ప్రభుత్వం ఏ రకమైన ఆలోచన చేస్తోంది అన్నది కూడా తెలియాలి. ఈ వ్యవస్థని బాగు చేయడంలో అందరం బాధ్యులమే. కాబట్టి, ఈ వ్యవస్థని బాగుచేయడానికి ఏం చేద్దామన్నది కూలంకషంగా చర్చిద్దాము. కానీ సభా గౌరవాన్ని కాపాడాలి. ఇప్పటికే చాలా విలువైన సమయం వృధా అయిపోయింది. ఇప్పటికైనా మిగతా పద్దులను ఐదారు రోజుల్లో పూర్తి చేసినట్లయితే కొంతమేరకైనా బాధ్యత వహించిన వాళ్లమౌతాం.

మిస్టర్ స్పీకర్: ధర్మాన ప్రసాదరావు గారూ...

శ్రీ ఎం.లింగారెడ్డి (పొద్దుటూరు): సార్, వాళ్లు మిమ్మల్ని నమ్మరు, దేశంలో ఎవ్వర్నీ నమ్మరు. కనీసం మిమ్మల్ని అయినా నమ్ముతారేమో కనుక్కోండి సార్.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ సిట్ డౌన్... ధర్మాన ప్రసాదరావు గారూ...

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ స్థానాల నుండి స్పీకర్ పోడియం వద్దకు రాసాగారు)

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి): అధ్యక్షా, గడచిన మూడు రోజులుగా ఒక అంశం మీద కొన్ని భిన్నమైన అభిప్రాయాలను ప్రతిపక్షాలు వ్యక్తం చేయడం జరుగుతోంది.

బయట నుండి న్యాయకోవిదులు చట్టం గురించి, ఒక అంశం గురించి దర్యాప్తు జరుగుతున్నప్పుడు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాల గురించి చాలా మంది పౌరులు అబ్జర్వ్ చేస్తున్నారు...

(** • మంత్రికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వొద్దు – అంటూ టిడిపి సభ్యులు నినాదాలు చేయసాగారు)

ఇక్కడ ప్రధాన ప్రతిపక్షానికి చెందిన అశోక్ గజపతి రాజు గారి నుండి ఇలాంటి మాటలు నేను ఎక్స్‌పెక్ట్ చేయలేదు. సాధారణంగా మిగతా తెలుగుదేశం సభ్యులందరికీ భిన్నంగా ఆయన కొంత రీజనబుల్‌గా మాట్లాడతారనే భావన నాకు ఇంతవరకూ వుండేది. కానీ, గడచిన మూడు రోజులుగా చూస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారుంటే ఇట్లాంటి విషయాలు మాట్లాడటానికి ఆయన చొరవ తీసుకునేవారు. ఏవో కొన్ని రిమార్క్స్ పాస్ చేసి సభలో కొంత గందరగోళానికి దారితీసేలా వ్యవహరించేవాడు. ఇప్పుడాయన ఎన్నికల ప్రచారంలో వున్నాడు. ఆయన లేకపోవడం వల్ల డిప్యూటీ లీడర్‌గా అశోక్ గజపతి రాజు గారు మాట్లాడుతున్నారు. మూడు సార్లు వారు అన్నప్పుడు నేను చూశాను. ఆయన అన్న మాటలను రికార్డుల నుండి తొలగించమని కూడా మేం విజ్ఞప్తి చేశాం. ** మంత్రులు, ** మంత్రులు అన్న మాటలను అశోక్ గజపతి రాజు గారి లాంటి వారి నుండి నేను ఎక్స్‌పెక్ట్ చేయలేదు. ఒక ప్రధానమైనటువంటి ప్రతిపక్షం ఒక ఆరోపణ చేసినప్పుడు ఎంత తీవ్రత వుండాలి? ఒక మంత్రి అవినీతికి పాల్పడ్డాడనే ఆరోపణ చాలా పెద్ద ఆరోపణ. అలాంటి ఆరోపణ ఏ ఆధారంతో మీరు చేస్తున్నారు? అది మీరు చెప్పగలరా! ఏ కోర్టు అయినా భావించిందా? లేదూ దేశంలో వుండేటటువంటి highest investigating agency ఒక చార్జ్‌షీట్ నమోదు చేసిందా అన్నది మీరు చెప్పండి. ఇన్ని సంవత్సరాలుగా మీరు శాసన సభలో సభ్యులుగా వున్నారు. ఒక వ్యక్తిని, లేదూ ఒక ప్రభుత్వంలో వుండే మంత్రిని, ఆ ప్రభుత్వాన్ని కించపరచడానికి మాట్లాడే పెద్ద మాట ఇది. ఇలాంటి మాటలు మీరు ఉపయోగించడమనేది మీ సంస్కారానికి కూడా మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఇన్ని సంవత్సరాల ఎక్స్‌పీరియన్స్ వున్న మీరు ఇలాంటి మాటలు మాట్లాడతారని నేను అనుకోలేదు. ఇది మొదటి అంశం.

రెండవదేమంటే జీఓలను సభ ముందు పెట్టమంటున్నారు. ఆ విధంగా డిమాండ్ చేయడంలో తప్పు లేదు. జయప్రకాశ్ నారాయణ్ గారు చెప్పిన మాటలతో నేను పూర్తిగా ఏకీభవిస్తాను. మీరే చెప్పండి. ఈ అశోక్ గజపతి రాజు గారు, వారితో వుండేటటువంటి సహచరులు కొంతమంది ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు డివిజన్ బెంచ్‌కు పోయి, కొన్ని జీఓలు సమర్పించి వీటి మీద దర్యాప్తు జరిపించడానికి ఆదేశించమని కోరారు. నేను అడుగుతున్నాను. మీరు ఈ సభ మీద మీరు ఇప్పుడు చెప్పిన అభిప్రాయం మీకు వుండుంటే మీరు ఎందుకు ఇక్కడికే రాలేదు, ఇక్కడెందుకు మీరు అడగలేదు. అడిగితే నేను తప్పుపట్టను. మీరు అడిగి వుండాలి. ఇక్కడ డిమాండు చేయాల్సింది మీరు చేయలేదు. డిమాండ్ చేయకుండా డివిజన్ బెంచ్‌కు

• Expunged as ordered by the Chair.

వెళ్లారు. డివిజన్ బెంచ్ కూడా ఆదేశించింది. దేశంలో వుండేటటువంటి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీ చేత దర్యాప్తుకి ఆదేశించింది. చాలా సీరియస్‌గా ఇవాళ ఆ సంస్థతో దర్యాప్తు జరుగుతోంది. ఇప్పటికే అనేకమంది ఐఏఎస్ అధికారులను, మంత్రులను ప్రశ్నించారు. అవసరమైనటువంటి సమాచారాన్ని సేకరిస్తున్నారు. అవసరమైనటువంటి నోట్‌ఫైల్స్ తీసుకువెళ్లారు. ఈ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమండీ. ఎవ్వరూ వాస్తవాలను దాచిపెట్టుకోవడమంటూ వుండదు. ఒక వ్యక్తి ఒక నిర్ణయం తీసుకుంటే, ఆ నిర్ణయ వెనుక ఏవైనా బహుళ ప్రయోజనాలు ఎక్కడైనా దెబ్బతింటే ఆగిపోయే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వాల్లో వుండదు. అందుకోసం ప్రభుత్వం సహకరిస్తుంది. అవసరమైన సమాచారాన్ని ఇస్తుంది. ఏ నిర్ణయం వెనుక ఎక్కడ అవినీతి జరిగింది, దాని వల్ల ఎవరు ప్రయోజనం పొందారు, విశాల ప్రయెజనాలకు ఎక్కడ దెబ్బ తగిలిందనే దాని మీద శోధించే కార్యక్రమంలో ప్రభుత్వం కూడా సహకరిస్తుంది.

ఈ ప్రక్రియలో భాగంగా జీఓలు సభ ముందు పెట్టమని మీరు అడుగుతున్నారు. జీఓలు సభలో పెట్టడమంటే పెట్టడమేనా, వాటి మీద తప్పకుండా చర్చిస్తాం. చర్చించిన తరువాత ఒక అభిప్రాయానికి వస్తాం. ఆ అభిప్రాయాలు నేడు దర్యాప్తు జరుపుతున్న ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీ మీద ప్రభావం చూపవా? ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీ తప్పుదారి పట్టే ప్రమాదముండదా? అందుకే ప్రభుత్వం తరఫున లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారు చెప్పినా, బయట నుండి ముఖ్యమంత్రి గారు చెప్పినా, దేశంలో వుండేటటువంటి దర్యాప్తు సంస్థతో దర్యాప్తు జరుగుతోంది. దాన్ని సక్రమంగా జరగనివ్వండి. దర్యాప్తు జరిగిన తరువాత వచ్చినటువంటి ఔట్‌కంని బట్టి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుంది. మీరిచ్చిన సలహాలు కూడా తరువాత ప్రభుత్వం పాటిస్తుంది. ఈ రాష్ట్రంలో స్వచ్ఛమైన పాలనను అందించడానికి చేయవలసిన అన్ని ప్రయత్నాలను ఈ ప్రభుత్వం ఇక్కడ  నుండి చేయడం జరుగుతుందన్నది ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. తరువాత సిబిఐ ఇన్వెస్టిగేషన్ ఇప్పుడు సాగుతోంది. మీకు అదే నేను చెప్పింది. ఈ సుధాకర్ రెడ్డి అనే వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి సంబంధించిన యాక్టివిస్ట్ ఒక ప్రైవేట్ ఇండివిడ్యువల్ క్రిమినల్ కంప్లైన్ట్‌ను కోర్టులో వేస్తే, సిబిఐ కోర్టు ఏమన్నదంటే – నువ్వు వేసిన పిటీషన్ ప్రొటెస్ట్ పిటీషన్‌లాగా వుంది, కొత్త ఎవిడెన్స్‌ను తీసుకువచ్చి మాకు చూపించినట్లు లేదు, దర్యాప్తు జరపడానికి చేస్తున్న ప్రయత్నాన్ని నువ్వు ప్రొటెస్టు చేస్తున్నట్లుగా వుందని అబ్జర్వేషన్ ఇచ్చింది. అది కూడా మిమ్మల్ని చూడమని మనవి చేస్తున్నాను.

ఉ.9.30

అదే వ్యక్తి, సుధాకర్ రెడ్డి హైకోర్టులో సింగిల్ బెంచ్‌కి వెళ్లితే అక్కడ చెప్పారు.  దేశంలో ఈ పర్టికులర్ ఇష్యూ క్రింద ఉన్న అత్యున్నతమైన ఇన్వెస్టిగేటింగ్ ఏజన్సీ దర్యాప్తు జరుపుతున్నది, ఆ దర్యాప్తు

పూర్తయిన తర్వాత ఎక్కడైనా డెఫిషియన్సీస్ ఉన్నట్లు నీవు భావిస్తే, మళ్లీ కోర్టుకురా.. లేదంటే ఈ పర్టికులర్ కేసులో ఆదేశించిన డివిజన్ బెంచ్ ఉంది, ఆ డివిజన్ బెంచ్‌కి వెళ్లు, ఆ డివిజన్ బెంచ్‌లో నీ రిక్వెస్ట్‌ని చెప్పండి. ఇలాంటి సందర్భంలో ప్యారలల్ ఇన్వెస్టిగేషన్‌ని ప్రోత్సహించడమనేది సాధ్యంకాదనే విషయం చెప్పింది. కానీ, ఈ పిటీషనర్ సుధాకర్ రెడ్డి కొన్ని మోటీవ్స్‌తో వేసిన ఈ పిటీషన్‌ని, డైరెక్ట్‌గా డివిజన్ బెంచ్‌కి వెళ్లకుండా, సుప్రీంకోర్టుకు వెళ్లాడు. దేని మీద వెళ్లాడు? ఇది ఎంటర్‌టెయిన్ చేయమని, అతని వాదనను ఇక్కడ వినిపించమని చెప్పడానికి సుప్రీంకోర్టుకు వెళ్లితే నోటీసు అన్నది. ** • మంత్రులు అని అన్నదా? తప్పు చేశారని ఎస్టాబ్లిష్ చేసిందా? మీరు ఏ ప్రాతిపదికన ఒకరిని రిజైన్ చేయమని అంటారు? ఒక ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని చెప్పగలరు. అందుకోసం, కొంత మంది అవినీతి చేశారని చెప్పే ప్రయత్నమే చాలా లోపభూయిష్టమైనది. ఏ మాత్రం ఆధారం లేనటువంటిది, రాజకీయ ప్రయోజనం కోసం చెప్పిన మాట.

రెండవది, ప్రభుత్వం ఏమి భావిస్తున్నదంటే ఈ సభలో, జరుగుతున్న దర్యాప్తుని ప్రభావితం చేసే చర్చలు సాగడం మంచిది కాదు. క్లీన్‌గా ఇన్వెస్టిగేషన్ సాగాలంటే, దీంట్లో బహుళ ప్రయోజనాలు దెబ్బతిన్నాయనే భావన ఎక్కడైనా ఉంటే దానిని సరిదిద్దడానికి ప్రభుత్వం ముందుకు వస్తుంది. సరైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఆ విషయంలో ఈ ప్రభుత్వం ఎక్కడా రాజీపడే ప్రశ్న లేదు. అంత వరకు అందరినీ సహకరించమని కోరుతున్నాము. అవుట్ కం రానివ్వండి. అవసరమైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం మీ తాలూకు సలహాలను కూడా తీసుకుంటుంది. అవసరమైతే తగిన చర్యలు తీసుకొని, ఇట్లాంటివి సరిదిద్దడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. ఇన్వెస్టిగేషన్‌కి మనం సహకరించవలసిన అవసరం ఉంది. అదనపు సమాచారం ఉంటే వారికి అందించండి, కార్యక్రమం సాగనివ్వండి. అంత వరకు ఈ విషయం మీద అంత పట్టుపట్టొద్దని జయప్రకాశ్ నారాయణ్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రాజకీయ ప్రయోజనాలు ఉన్న వారికి నేనెలాగూ చెప్పలేను. బయట ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికల్లో తమ వాదనను వినిపించడానికి ఇలాంటివి మాట్లాడి, చేయొచ్చన్న భావనలో ఉన్నారు. ఎన్నో విషయాలు ఉన్నాయి. ఆ విషయాలన్నీ మాట్లాడటానికి ప్రయత్నం చేయడం లేదు. మూడు రోజులుగా రాష్ట్ర ప్రజలకు సంబంధించిన విషయాలను చర్చించడానికి అవకాశాన్ని వదులుకొని, సరైన లీడర్‌షిప్ లేక, ఒక డెసిషన్ తీసుకునే శక్తి లేక అడ్డగోలుగా సభను ఆపే ప్రయత్నం చేస్తున్నారు. ఆ విషయాలను బయటి ప్రజలు అబ్జర్వ్ చేస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షం తాలూకు లోపభూయిష్టమైన నాయకత్వం దీని ద్వారా అర్థమవుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

• Expunged as ordered by the Chair.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (పొన్నూరు) : (మైకు లేకుండా) విశాల ప్రయోజనాలని మంత్రులు చెబుతున్నారు, విశాల ప్రయోజనాలైనప్పుడు ఈ సభలో పెట్టమనండి సార్. వారికి భయం ఎందుకు సార్?

శ్రీ పయ్యావుల కేశవ్ : మీరు మైక్ పర్మిషన్ ఇవ్వకపోతే సభ నుండి మేము బయటకు పోవాల్సిన పరిస్థితులు వస్తాయి, మీరు ఆలోచించుకోండి సార్. What is wrong in it Sir?

(అంతరాయం)

MR.SPEAKER: This is the way your members are speaking. Please go back to your seats and ask for the mike. Then I will give you an opportunity. You cannot come to the podium and demand for the mike every time. Please go back to your seats.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ద నుండి వారి స్థానాల్లోకి వెళ్లి కూర్చున్నారు)

శ్రీ పయ్యావుల కేశవ్ : అధ్యక్షా, మాకు కూడా చాలా బాధ ఉంది. ఎందుకంటే, శాసనసభను నాలుగు రోజులుగా జరుపుకోలేకపోతున్నాం. ప్రజా సమస్యల్ని చర్చకు తీసుకురాలేకపోతున్నామనే బాధ మాకు కూడా ఉంది. సిన్సియర్‌గానే చెబుతున్నాను. ఈ పరిస్థితుల్లో మేము తమ ముందు, సభ ముందు ఒక్కటే అంశం పెట్టాం. ఎక్కడా ఇష్యూలోకి పోకుండా, అశోక్ గజపతి రాజు గారు మాట్లాడినప్పుడు, ఈ సభకు ఉన్న కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ ఏమిటి? ప్రభుత్వం శాసన సభకు జవాబుదారీగా ఉంటుందా లేదా? ఎక్కడే గానీ, మంత్రుల గురించి గానీ, ఆ ఇష్యూ గురించి గానీ మాట్లాడకుండా, కేవలం శాసన సభలో ఒక సామాన్యుడికి ' రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ చట్టం ' క్రింద దొరికే సమాచారాన్ని కూడా శాసన సభ ముందు పెట్టకుండా తిరస్కరిస్తున్నారంటే, ఇది తప్పకుండా శాసనసభకు ఇవ్వవలసినంత గౌరవాన్ని మీరు ఇవ్వకపోవడమేనని మేము చెబుతున్నాం తప్ప, దాంట్లో మేమెక్కడా తప్పు చెప్పలేదు.

సార్ మీరు దయచేసి.. ఈ ఇష్యూ మీద మేము మాట్లాడుతుంటే లెజిస్లేటివ్ అఫెయిర్స్ మినిష్టర్ గారు చెయిర్‌కి కోఆపరేట్ చేయడానికి సభ నడపడానికి సలహాలు ఇవ్వొచ్చు. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కాకపోతే ఇష్యూలోకి ధర్మాన ప్రసాదరావు గారు వెళ్లినప్పుడు ఆ ఇష్యూకి సంబంధించిన అంశాల విషయంలో మా పార్టీ వాదనను మేము వినిపించాలి. వారి మంత్రులు అవినీతి చేయలేదు, అశోక్ గజపతి రాజు గారు ఆ రకంగా మాట్లాడటం సమంజసం కాదు అని వారు మాట్లాడడం జరిగింది. ఒక జడ్జిమెంటులాగా అశోక్ గజపతి రాజు గారు చెప్పారని నాకు అర్థమయ్యింది.

రెండవది ఏమంటే, మీరు 26 జీఓలతో హైకోర్టుకు ఎందుకు వెళ్లారు? ఇక్కడకు ఎందుకు రాలేదు? అని ప్రశ్నించారు. ఒక ప్రక్కన ఎంక్వైరీ జరుగుతుండగా, మళ్లీ ఎంక్వైరీ అంటున్నారు. ప్రధానంగా మేము చెప్పాలనుకున్నదేమంటే, ఇక్కడ మంత్రుల మీద ఈ రాష్ట్రంలో ఏమి జరుగుతున్నది సార్? అశోక్ గజపతి రాజు గారు హైకోర్టుకు వెళితే హైకోర్టు ఎంక్వైరీ ఆర్డర్ చేసింది.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

ఏ పార్టీలో లీడర్‌షిప్ సమస్య ఉందో ఇప్పుడు అర్థమవుతుంది సార్. ఎలా అల్లరి చేస్తున్నారో చూడండి. లెజిస్లేటీవ్ అఫెయిర్స్ మినిస్టర్ గారు ఇప్పుడు లీడర్‌షిప్ సమస్య గురించి వారికి చెబితే బాగుంటుంది.

MR.SPEAKER: Keshev garu, what is that you want to say?

శ్రీ పయ్యావుల కేశవ్ ః వారు మాకు నీతులు చెప్పారు సార్. మేము అడిగేది ఒక్కటే వారి సభ్యుల్ని కూర్చోబెట్టుకోలేని మంత్రులు ఇతరులకు నీతులు చెప్పొద్దండి.

(అంతరాయం)

MR.SPEAKER: What is this? Please conclude.

శ్రీ పయ్యావుల కేశవ్ ః వాళ్లు మాకు నీతులు చెప్పొద్దండి. సభ మీద కంట్రోల్ లేని మంత్రులు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో బలహీనమైన నాయకత్వం ఉంది. ఈ రాష్ట్రంలో ఎంక్వైరీ కోసం సీబీఐని ఆదేశిస్తే, సీబీఐ ఇప్పటికి 75 రోజులుగా విచారణ సాగించి, ఎ2, ఎ3, ఎ5, ఎ7 ముద్దాయిలను అరెస్ట్ చేసింది. అంటే ప్రాథమికంగా తప్పు జరిగింది, ** • జరిగింది, ఈ రాష్ట్రంలో ** పడ్డారు అన్నది నిర్ధారించబడింది. నిర్ధారించబడిన తర్వాత ** ఎక్కడ ఉందో కూడా దాదాపు తేల్చి చెప్పారు. ఇక తేల్చాల్సింది ఏమంటే, ** భాగస్వాములు ఎవరు? **వేసిందెవరు? ** అనే ప్రొసీజర్ తేలాలి. ఇంకా.. మంత్రులు మేము పరమపవిత్రులం అని చెప్పుకుంటే, తప్పవుతుంది. నేను వారిని డైరెక్ట్‌గా అనడం కాదు సార్. వాళ్లు ఒక మాట అన్నారు. తెర వెనుక ఏమి జరిగిందో మాకు తెలియదు అన్నారు. నిజంగా వారు చెప్పేది నిజమైతే, వాళ్లు **చేయకపోతే, ఈ రోజు వాళ్లు అప్రూవర్స్‌గా మాట్లాడి, ఇదిగో.. మేము ఈ ఫెయిర్‌నెస్‌తో పెట్టాం, దీని వెనుక ఇది జరిగిందని ఇప్పుడు ప్రజల ముందుకు వచ్చింది, దీంట్లో మా

• Expunged as ordered by the Chair.

భాగస్వామ్యం లేదు, ఫలానా వాళ్ల భాగస్వామ్యం ఉంది అని అప్రూవర్లుగా మారి చెప్పుకునే అవకాశం ఉంది.

రెండవది, హైకోర్టుకు ఎందుకు వెళ్లారని అడుగుతున్నారు. ఈ శాసన సభలో అయిదు సంవత్సరాల పాటు మేము పోరాడిన తర్వాత, ఇక్కడ న్యాయం జరగని పక్షంలో, పుస్తకాలు ముద్రించిన తర్వాత ప్రధాన మంత్రికి ఇచ్చిన తర్వాత న్యాయం జరగని పక్షంలో మేము హైకోర్టుకు వెళ్లాం. హైకోర్టుకు వెళ్లిన తర్వాత మేము ఏమి చెప్పాము. ఇవే కాదు, ఈ శాసన సభలో ఆ జీఓలను ప్రశ్నించారనడానికి క్యాప్టివ్ మైన్స్ మీద.. క్యాప్టివ్ అన్న పదాన్ని తొలగించారని ఈ సభలో గగ్గోలు పెడితే.. ఈ రోజు మంత్రి గారు అమాయకత్వం నటిస్తూ నాకు తెలియదంటారు.

ఉ.9.40

MR.SPEAKER: Yes, leave it at that. It is not a debate. Leave it at that. Please sit down Keshav garu.

శ్రీ పయ్యావుల కేశవ్: ఇట్లాంటివి ఇంకా చాలా ఉన్నాయి సార్. మేం అడిగేదొక్కటే. ఏమిటంటే, ఇన్వెస్టిగేషన్ మీద ప్రభావం చూపదా అనేటటువంటిది, ఇవాళ ప్రభుత్వం జవాబుదారితనాన్ని మరచిపోయి, ఇంకెవరో ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. మొన్న ఏ.సి.బి. విషయంలో ఇక్కడ ఏం జరిగింది? ముఖ్యమంత్రి గారు అధికారులను ప్రక్కన కూర్చోబెట్టుకుని క్లీన్ చిట్ ఇచ్చినప్పుడు ప్రభావం చూపలేదా? నేను ఒక్కటే అడుగుతున్నాను. Cabinet combined responsibility. మీరు తప్పు చేయలేదనప్పుడు, మీరు నిర్భయంగా ఆ విషయాన్ని చెప్పండి. లేదంటే, మిమ్మల్ని ** • మంత్రులుగానే తెలుగు దేశం పార్టీ గుర్తిస్తుంది.

సార్, ఒక నిమిషం, I am concluding. పదే, పదే తెలుగు దేశం పార్టీ నాయకత్వాన్ని కామెంట్ చేయడం కరెక్టు కాదు. అది సరైంది కాదు.

MR.SPEAKER: Where are you going?

శ్రీ పయ్యావుల కేశవ్: వీళ్ల ఇంట్లో ** పెట్టుకొని, బయట బెటాలియన్ లేనిదే తిరగలేని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తెలుగు దేశం పార్టీ నాయకత్వం గురించి మాట్లాడుతుందా సార్? బెటాలియన్ లేకుండా జిల్లాలో తిరగల్గుతున్నారా అని నేను, ఇవాళ ధర్మాన ప్రసాద రావు గారిని అడుగుతున్నాను.

• Expunged as ordered by the Chair.

MR.SPEAKER: That is enough.  Please sit down Keshav garu.  .  Please sit down.

శ్రీ డి.శ్రీధర్ బాబు:  సార్............

MR.SPEAKER: Yes. Minister for Legislative Affiairs.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ద నిల్చొని, ** మంత్రులను బర్తరఫ్ చేయాలని, ఇదేమి రాజ్యం, ఇదేం రాజ్యం, ** రాజ్యం, ** రాజ్యం, అంటూ, నినాదాలు చేస్తూ, సభకు అంతరాయం కల్గించసాగారు).

శ్రీ డి. శ్రీధర్ బాబు:  సార్, ఇప్పుడు సభలో లేని వ్యక్తి గురించి, సభలో సభ్యత్వం లేని వ్యక్తి, మా నాయకురాలి గురించి మాట్లాడారు. రికార్డ్ నుంచి వాటిని తొలగించాలి.  తప్పకుండా చెబుతున్నాను. ఏమిటంటే, ఒక క్రెడిబిలిటి ఉన్న లీడర్ ఈ భారత దేశంలో  ఉన్నది మా నాయకత్వం పైన.  ప్రధాన మంత్రి అయ్యేందుకు అవకాశం వచ్చినా,   ఎప్పుడు కూడా ఆ దిశగా పయనించకుండా, ఈ రోజున ప్రజలనుద్దేశించి, ప్రజా సేవ చేయాలనే ఉద్దేశంతో మా నాయకత్వం ప్రజలకు అండగా  నిలబడి, ఈ రోజున అదే నాయకత్వం ఈ దేశాన్ని నడిపిస్తోంది. అంతటి స్ట్రాంగ్ నాయకత్వాన్ని గురించి, కేశవ్ గారు ఆ విధంగా మాట్లాడడం, వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నాం.

రెండవదేమిటంటే, మా సభ్యుల ఆవేదనంతా ప్రజా సమస్యల పైనే.  ప్రజలకు సంబంధించిన క్వశ్చన్స్ సభ ముందు ఉన్నాయి.

(తెలుగు దేశం సభ్యుల నినాదాలు పోడియం వద్ద నుంచి కొనసాగింపు)

ప్రజలకు సంబంధించిన సమస్యలు  సభలో చర్చకు ఉన్నాయి,  రాష్ట్రంలో కరువు ఉంది. విద్యుత్ సమస్య విషయంలో, వ్యవసాయానికి సంబంధించిన అంశాల గురించి సభలో మాట్లాడాలని మా సభ్యులు ఎంతో ఆశతో కోరుతుంటే, సోదరులు మా నాయకత్వం గురించి మాట్లాడుతున్నారు.  వారి నాయకత్వం గురించి మరోమారు ఆలోచన చేసుకోమని నేను వారిని కోరుతున్నాను.  గత పది సంవత్సరాలుగా  రెండు పర్యాయాలు ప్రతిపక్షంలో కూర్చోని ఉన్నారు.  మూడవ పర్యాయం అక్కడ కూడా ఉండరు, మధ్యలో ఉంటారు,  సింగల్ డిజిట్‌కు వస్తారు.  అది ఆలోచన చేసుకోమని నేను వారిని కోరుతున్నాను.

(తెలుగు దేశం సభ్యుల నినాదాలు పోడియం వద్ద నుంచి కొనసాగింపు)

ఈ రోజున వాళ్లు ఎవరి నాయకత్వం గురించి మాట్లాడుతున్నారు. బలమైన నాయకత్వంలో, ఈ రోజున ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు నడుస్తోంది. అందుకొరకే, వ్యవస్థను సరైన దారిలో నడిపేందుకు మేం ప్రయత్నం చేస్తున్నాం. మేం చేసే ప్రయత్నానికి ఇవాళ ప్రతిపక్షం ఆటంకం కల్గిస్తోంది. ఇవాళ ధర్మాన ప్రసాద రావు గారు కూడా చెప్పారు. ఏమిటంటే, ఇన్వెస్టిగేషన్‌కు ఏ విధంగా ఇబ్బంది కల్గకుండా, ఉండే ప్రయత్నంలో భాగంగానే, ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఇన్వెస్టిగేషన్‌కు సహకారం అందిస్తోందని వారు సభకు చెప్పడం జరిగింది. ఇన్ని విధాలుగా చెబుతున్నప్పటికీ కూడా వాళ్లకు దేనిపైనా విశ్వాసం లేదు. రెండు స్టాండ్స్ మా వైపు ఉన్నాయి.

డా.జయప్రకాష్ నారాయణ్ గారు చెప్పిన ఒక అంశం పైన, ప్రధాన ప్రతిపక్షాన్ని కూడా వారు అడిగితే బాగుంటుంది. సభపైన నమ్మకం, గౌరవం ఉన్నప్పుడు, సభలో ఏ విధమైన చర్చ, సభ నుంచి ఏ నిర్ణయం జరుగుతుందనే విషయం ప్రధాన ప్రతిపక్షానికి తెలిసినప్పుడు, ఎందుకు కోర్టుకు వెళ్లారు? ఆనాడు వారికి గుర్తు రాలేదా? అదే విషయాన్ని ధర్మాన ప్రసాద రావు గారు ఇవాళ వాళ్లను అడిగారు. ఆ ప్రశ్నకు బదులివ్వడానికి వాళ్లు ఎందుకు భయపడుతున్నారు? ఈ రోజున సభలో మేం వారు చేసిన తప్పిదాల గురించి మాట్లాడుతుంటే, వాళ్లు భయపడుతున్నారు. ఈ రోజున వాళ్లు ఏ అభియోగమైతే చేస్తున్నారో, తెలుగు దేశం పార్టీ వాళ్లు ఏ విధంగా ఈ ప్రభుత్వాన్ని గుర్తించినా గానీ, మాకేమి అభ్యంతరం లేదు. ప్రజలు మమ్మల్ని ఆ విధంగా గుర్తించరనే విషయం మాకు తెలుసు. అందుకే మరొకసారి, సభాపక్షాన్ని నేను కోరుతున్నాను. వారు మాట్లాడుతున్నప్పుడు, మా సభ్యులు ఏ విధమైన డిస్ట్రర్బన్స్ చేయొద్దు, కానీ, మేం మాట్లాడినా, మా సహచర మంత్రులు మాట్లాడినా, ఈ విధంగా వాళ్లు డిస్ట్రర్బ్ చేస్తున్నారు. గత 15 రోజుల నుంచి సభా నాయకుడు మాట్లాడుతుంటే కూడా ఆ విధమైన ఆటంకం కల్గిస్తున్నారు. మీరు మైక్ ఇచ్చే విషయంలో కూడా, మిమ్మల్ని కూడా వాళ్లు బ్లాక్ మైల్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. మిమ్మల్ని బ్లాక్‌మైల్ చేసి, ఈ రోజున వాళ్లు మైక్ తీసుకునే ప్రయత్నం చేయడమనేది కూడా సరైనది కాదనే విషయాన్ని నేను చెబుతున్నాను. It goes against the spirit of the Chair. దయచేసి వారిని కోరుతున్నాను. అభియోగం చేయదలచుకున్నది, వారు బయట చేస్తున్నారు. కానీ, బయట ప్రజలు ఏమనుకుంటున్నారనే విషయం మీకు తెలుసు, మాకు కూడా తెలుసు. ఈ రోజున కూడా మిమ్మల్ని కోరుతున్నాను. ఈ రోజు శుక్రవారం. రేపు, ఎల్లుండి శెలవులు. ఇంతకు ముందు మా సోదరీమణి, వంగా గీత గారు కూడా చెప్పారు. పవర్ విషయంలో వారు మాట్లాడాలనే అంశంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నప్పుడు, వారి పైన ప్రతిపక్ష సభ్యులు మాట్లాడే పరిస్థితికి వచ్చారు. అదే విధంగా క్వశ్చన్స్ విషయంలో మా సభ్యులు మాట్లాడేటప్పుడు కూడా అదే విధమైన పంథాను అలవర్చుకున్నారు.

Sir, I would request the main Opposition, to co-operate with the Chair to run the proceedings of the House. Thank you.

(తెలుగు దేశం సభ్యుల నినాదాలు పోడియం వద్ద నుంచి కొనసాగింపు)

MR.SPEAKER: Let us all co-operate to make sure that the House runs properly. దయచేసి సహకరించండి. అందరు సభ్యులు కూడా చర్చల్లో పాల్గొంటేనే ఉత్తమంగా ఉంటుంది. సభా సమయాన్ని వృథా చేసుకోకుండా, మీరు ఇంకో రూపంలో రండి. ప్రభుత్వంతో దీని గురించి మీరు మాట్లాడుకోండి. ప్రభుత్వం తరపునుంచి కూడా మీకు సమాధానం వస్తుంది. ఇంతటితో దయచేసి వదిలేయండి. Please leave it at that. Let us go on with the business of the House. Let us, leave it at that.

(తెలుగు దేశం సభ్యుల నినాదాలు పోడియం వద్ద నుంచి కొనసాగింపు)

దయచేసి ఒక నిమిషం నేను చెప్పేది వినండి. దయచేసి, సభ్యులందరు కూడా సభా గౌరవాన్ని కాపాడుకోవాలనుకుంటే, సహకరించుకుని, ప్రభుత్వంతో మీరు కూర్చోండి. సభా సమయాన్ని మాత్రం మీరు దయచేసి వృథా చేయొద్దండి. మీరు నిరసన తెల్పారు, మీ డిమాండ్ తెల్పారు, ప్రభుత్వం కూడా స్పందించింది. Please let us go ahead with the business of the House.

(తెలుగు దేశం సభ్యుల నినాదాలు పోడియం వద్ద నుంచి కొనసాగింపు)

The House is adjourned for Half-an-hour.

(Then the House adjourned for Half-an-hour at 9.45 a.m.).

ఉ.11.20

**THE HOUSE REASSEMBLED AT 11-20 AM WITH HON'BLE DEPUTY SPEAKER IN THE CHAIR**

* * *

## సభా కార్యక్రమం (కొనసాగింపు)

(As soon as Mr. Deputy Speaker assumed the Chair, Members from Telugu Desam Party rushed to the Well of the House, waving placards and raising slogans)

("** మంత్రులను బర్తరఫ్ చేయాలి", "26 జీవోలకు సంబంధించిన ఫైళ్లు సభలో పెట్టాలి", "** మంత్రులకు మాట్లాడే అవకాశం ఇవ్వవద్దు", "** మంత్రులను,** మంత్రులను బర్తరఫ్ చేయాలి" అని నినాదాలు చేయసాగారు.

శ్రీ దూళిపాళ్ల నరేంద్ర కుమార్ః (మైక్ లేకుండా)ః 26 జీవోలకు సంబంధించిన ఫైళ్లను సభ ముందు ఉంచమనండి సార్.

MR. DEPUTY SPEAKER: (Amid Interruptions): **All Questions slated in the day's agenda have been postponed.**

**All Papers included in the day's agenda are deemed to have been laid on the Table of the House.**

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1) A copy of the 41st Annual Report of the Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year 2009-10, as required under Section 619-A (2) of the Companies Act, 1956.

2) A copy of the 30th Annual Report of the Andhra Pradesh State Housing Corporation Limited for the year 2008-09, as s required under Section 619-A (3) of the Companies Act, 1956.

MR. DEPUTY SPEAKER: Now, I will request the Ministers to move the bills.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2012, ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛనుల చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KANNA LAKSHMINARAYANA (MINISTER FOR AGRICULTURE AND AGRICULTURE TECHNOLOGY MISSION) (ON BEHALF OF THE CHIEF MINISTER): Sir, I beg to move:

"That leave be granted to Introduce the Andhra Pradesh Payment of Salaries and Pensions and Removal of Disqualifications (Amendment) Bill, 2012."

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to Introduce the Andhra Pradesh Payment of Salaries and Pensions and Removal of Disqualifications (Amendment) Bill, 2012."

(Pause)

The motion was adopted and the bill was introduced.

### 2. 2012, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI M MAHEEDHAR REDDY (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION): Sir, I beg to move:

"That leave be granted to Introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2012."

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to Introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2012."

(Pause)

The motion was adopted and the bill was Introduced.

### 3. 2012, ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) ఈనాముల (రద్దు మరియు రైత్వారీకి మార్పిడి (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI D SRIDHAR BABU (MINISTER FOR LEGISLATIVE AFFAIRS) (ON BEHALF OF MINISTER FOR REVENUE): Sir, I beg to move:

"That leave be granted to Introduce the Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) (Amendment), Bill, 2012."

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to Introduce the Andhra Pradesh (Andhra Area) Inams (Abolition and Conversion into Ryotwari) (Amendment), Bill, 2012."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

(Repeated interruptions from Telugu Desam Party Members standing in the Well of the House)

MR. DEPUTY SPEAKER: I once again request the Members to kindly resume their seats.

(Interruptions Continued)

Now, the House is adjourned to meet again at 9-00 AM on Monday, 19-03-2012.

**(The House then adjourned at 11-25 AM to meet again on Monday, the 19th of March 2012)**